క్లుప్తంగా

నేడు స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి: సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లో గురువారం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పర్యటన ఉంటుందని ఆమదాలవలసలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం నుంచి బుధవారం ప్రకటన విడుదల చేశారు. సింధువాడ, వీరమల్లిపేట గ్రామాల్లో ఉదయం 7.30 నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు బూర్జ మండలం పాలవలస గ్రామ రైతు భరోసా కేంద్రం, రామన్నపేటలో పాఠశాల భవనం ప్రారంభం అనంతరం గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని వెల్లడించారు.

సమన్వయంతో పని చేయాలి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు జిల్లా డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నేరుగా ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన పింఛన్లు, సంక్షేమ పథకాలపై పాతపట్నం, కొత్తూరు, మెళియాపుట్టి, ఎల్.ఎన్.పేట ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. ఏపీఓ సురేష్, ఏపీఎం మనోరత్నం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, ఏఎంసీ చైర్మన్ అర్జునుడు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఆమదాలవలస రూరల్: వర్షాలకు తడిసిపోయిన వరి పనలపై ఉప్పు ద్రావణం పిచకారీ చేస్తే మొలకలు రాకుండా నివారించవచ్చునని ఏఓ మెట్ట మోహన్‌రావు అన్నారు. మండలంలో కొర్లకోట, జొన్నవలస, వంజంగి గ్రామాల్లో వర్షాలకు తడిసిన వరి పంటలను బుధవారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు అందజేశారు. వర్షాలు కారణంగా వరి పంట తడిచిపోవడం వల్ల ధాన్యం రంగు మారుతుందని, వీటి నివారణకు తడిచిన వరి పనలపై 50 గ్రాముల ఉప్పును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ముందుగా పొలంలో నిల్వ చేరిన వర్షపు నీటిని బయటకు తీసివేయాలన్నారు. వర్షాలకు తడిచిపోయిన పంటలను తగు జాగ్రత్తలు పాటించి రక్షించుకోవాలని తెలియజేశారు.

అభ్యంతరాలను తెలియజేయాలి



తంప గ్రామ సభలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

హిరమండలం: భూముల రీ సర్వేలో భాగంగా డ్రాఫ్ట్‌ల్యాండ్‌పై అభ్యంతరాలు ఉంటే రైతులు తెలియజేయాలని టెక్కలి సబ్‌కలెక్టర్ నూరల్ కమర్ అన్నారు. మండలంలోని తంప రెవెన్యూ గ్రామంలో సర్పంచ్ ఎం.గణపతిరావు అధ్యక్షతన బుధవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో జరిగిన భూ రీసర్వేలో భాగాంగా డ్రాఫ్ట్‌ల్యాండ్ రిజిస్టర్‌లోని 1081 మంది రైతులకు సంబంధించిన పేర్లను చదివి వినిపించారు. దీనిపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తెలియజేయాలని కోరారు. ఎటువంటి అభ్యంతరాలు లేవని రైతులు తెలిపారు. తహసీల్దార్ బి.మురళీమోహన్, డీటీ వెంకటరమణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం ఎక్కువ



బహుమతులు అందజేస్తున్న ఎంఈఓలు

పాతపట్నం: దివ్యంగుల్లో ఆత్మస్థైర్యం, జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటాయని ఎంఈఓలు బి.శ్రీధర్, సి.హెచ్ తిరుపతిరావు అన్నారు. స్థానిక మానవ వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని సీఆర్పీల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ దివ్యాంగులపై తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ఏదైనా సాధించగలరన్నారు. క్రీడల్లో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎంలు వైకుంఠరావు, కృష్ణారావు, ఎస్‌ఏ రోజా, ఐఈఆర్‌పీఎస్ ఉపాధ్యాయులు పి.సుధారాణి, ఎస్.ఇన్నా, ఉపాధ్యాయులు రమణ, బాలామణి, రాజేశ్వరి, ఈశ్వరమ్మ, శ్యామల, మంగమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

పొందూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు బీసీ కులగణన సర్వేపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ సీపాన హరిహరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ కుల పెద్దలందరూ హాజరుకావాలని కోరారు.

అంబేడ్కర్ ఆదర్శప్రాయుడు

భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘన నివాళులర్పించారు. సమాజంలో ఉన్న వివక్షను రూపుమాపేందుకు జీవిత కాలం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: కోర్టు కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



మెళియాపుట్టి: మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధికారులు



నరసన్నపేట: కోర్టులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి హరిప్రియ



నరసన్నపేట: మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు



కొత్తూరు: మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న దళిత సంఘాల నేతలు



సారవకోట: మండల పరిషత్ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ప్రజాప్రతినిధులు, దళిత నాయకులు



సరుబుజ్జిలి: బూర్జ మండలం ఓవీపేటలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు



పోలాకి: మండల కేంద్రంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



పొందూరు: కింతలిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు



సరుబుజ్జిలి: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సమతా సైనికదళ్ నేతలు



ఎల్.ఎన్.పేట: తురకపేట సెంటర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలను వేస్తున్న రాగూర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు పి.వెంకటరావు

రైతులకు అండగా ప్రభుత్వం



సారవకోట: ట్రాక్టర్‌లో తరలిస్తున్న ధాన్యం బస్తాలు



హిరమండలం: రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలిస్తున్న ఏఓ సంధ్య

సారవకోట: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1,800 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఏఓ వెంకటరావు బుధవారం తెలిపారు. మిచాంగ్ తుఫాన్ కారణంగా ప్రభుత్వం ఇచ్చిన సడలింపులతో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలులో మండలం ప్రథమ స్థానంలో ఉందన్నారు.

హిరమండలం: తుఫాన్ ప్రభావం వల్ల నూర్పిడిలు చేపట్టిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ప్రభుత్వం అండగా ఉందని ఏఓ బి.సంధ్య అన్నారు. మండలంలోని అంబావల్లి, ఎంఎల్‌పురం, గులుమూరు, చొర్లంగి, రుగడ తదితర గ్రామాల్లో బుధవారం కొనుగోలు చేసిన 2,000 క్వింటాళ్ల ధాన్యాన్ని, పరిశీలించి వెంటనే ఆయా రైతుల వద్ద పత్రాలు తీసుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి స్థానిక రైస్ మిల్లులకు తరలించామన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి



సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆమదాలవలస రూరల్: మండలంలోని తోటాడ గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో అభివృద్ధి, సంక్షేమ పాలన సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్ట శారద, సచివాలయాల మండల కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపీఆర్డీ గోవిందరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కాళింగ సంక్షేమ సంఘ వార్షికోత్సవం

నరసన్నపేట:

సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో కాళింగ సంక్షేమ సంఘం ముందుండాలని, సంఘం మరింతగా బలోపేతం చేయడానికి సభ్యులు అందరూ సమష్టిగా కృషిచేయాలని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. నరసన్నపేటలో కాళింగ సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పూర్ణారావుతో కలిసి ఎంపీపీ కేక్ కట్ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గడిచిన ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాలన్నీ బాగున్నాయన్నారు. సంఘంలోని సభ్యులు ఎటువంటి ఇబ్బందుల్లో ఉన్నా వారికి ఆదుకోవడానికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న సంవత్సరంలో చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు. సంఘం గౌరవ అధ్యక్షుడు రోణంకి కృష్ణంనాయుడు,



కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మురళి, సంఘం అధ్యక్షుడు పూర్ణారావు

బలగ మురళి, మార్పు విజయకుమార్‌లు సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన సూచనలు అందించారు. సంఘం అధ్యక్షుడు పూర్ణారావు మాట్లాడుతూ సభ్యులకు ఏ కష్టం వచ్చినా సమాచారం ఇవ్వాలని కోరారు. సంఘం ప్రతినిధులు సింగూరు శ్రీనివాసరావు, బమ్మిడి శ్రీరామ్మూర్తి, దానేటి గిరిధరరావు, సువ్వారి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన



సరుబుజ్జిలి: తురకపేట వద్ద నేలకొరిగిన వరిచేను



ఆమదాలవలస రూరల్: రామచంద్రాపురంలో వర్షపు నీటిలో మునిగిన అపరాల మొక్కలు



ఆమదాలవలస రూరల్: అక్కులపేట వద్ద వర్షపునీటిలో ఉన్న వరి కుప్పలు



సరుబుజ్జిలి: ఎమ్ఎస్‌పురం సమీపంలో తడిసిన వరి ఓవులు



కొత్తూరు: జోగిపాడులో నిల్వ చేసిన ధాన్యం రాశులు



నరసన్నపేట: దూకులపాడు వద్ద వేరుశనగ పొలంలోని నీటిని తోడుతున్న రైతు



ఎల్.ఎన్.పేట: మిరియాపల్లి వద్ద మొక్కజొన్న పంట పొలంలో చేరిన వర్షం నీరు



కొత్తూరు: పారాపురంలో ఇటుకలు తడవకుండా టార్పాలిన్లతో కప్పిన తయారీదార్లు



నరసన్నపేట: రెడ్డికిపేట వద్ద కళ్లంలో ఉన్న ధాన్యం రాశుల చుట్టూ చేరిన నీటిని తరలిస్తున్న రైతులు



ఎల్.ఎన్.పేట: తురకపేట వద్ద నీటమునిగిన అపరాల పంట పొలాలు



నరసన్నపేట: బొరిగివలసలో రైతులకు సూచనలిస్తున్న మండల వ్యవసాయాధికారి సునీత



జలుమూరు: అల్లాడపేట వద్ద వర్షం నీటిలో ఉన్న వరి ఓవులు

ఆరుగాలం కష్టపడిన రైతన్నకు చివరికి బాధలు తప్పడం లేదు. తుఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జోరు వాన బుధవారం కురిసింది. వర్షం ప్రభావానికి వరి పంటలతో పాటు అపరాలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుంది. చాలా గ్రామాల్లో వరి కోతలు పూర్తికావడంతో రైతులు పంట పొలాల్లోనే వరి కుప్పలుగా పెట్టుకున్నారు. మరో ఐదు రోజుల్లో వరి నూర్పిడి యంత్రాలతో ధాన్యాన్ని ఇంటికి చేర్చే పనిలో నిమగ్నం కాగా అకాల వర్షం అన్నదాతకు నష్టానికి గురి చేసింది.

– సాక్షి నెట్‌వర్క్



ఎల్.ఎన్.పేట: రైతులకు సూచనలిస్తున్న ఏఓ లతశ్రీ

సంక్షిప్తంగా...

నీలమణిదుర్గ అమ్మవారి మాలధారణ



అమ్మవారి మాలధారణతో ఆలయానికి చేరుకుంటున్న భక్తులు

పాతపట్నం: ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, నీలమణిదుర్గ మాలధారణతో భక్తులు బుధవారం గురుస్వామి నిరంజన్ ఆధ్వర్యంలో ఇరుముడులను అమ్మవారికి సమర్పించారు. స్థానిక ఇందిరమ్మ కాలనీ నుంచి ఆల్ఆంధ్ర రోడ్డు మీదుగా అమ్మవారి ఆలయం వరకు భక్తులు ఊరేగింపుగా చేరుకున్నారు. అమ్మవారికి కుంకుమ పూజలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొత్తూరు గ్రామ సచివాలయం సందర్శన

కొత్తూరు: గ్రామ సచివాలయం ఉద్యోగులకు ప్రభుత్వ రూపొందించిన జాబ్‌చార్టులో తెలిపిన విధులను పక్కాగా నిర్వహించాలని టెక్కలి డివిజనల్ అభివృద్ధి అధికారి అలివేలు మంగమ్మ సూచించారు. కొత్తూరు గ్రామ సచివాలయం–1ను బుధవారం సందర్శించారు. సచివాలయానికి వచ్చే గ్రామ వలంటీర్ల హాజరు శాతం పెంచాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన రికార్డుల నిర్వాహణ పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'పై విస్తృత ప్రచారం

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని శ్యామలాపురం పునరావాస కాలనీ వైఎస్సార్‌సీపీ నాయకులు బలగ గోవిందరావు అన్నారు. పునరావాస కాలనీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయం పరిధిలో జరిగే పోటీలకు గ్రామ సచివాలయంలోనే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపించే విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతి, ప్రశంసా పత్రం ఇవ్వటం జరుగుతుందన్నారు. గ్రామ వలంటీర్ బాణాల దాలిరాజు, యువకులు పాల్గొన్నారు.